మరో ప్రజా సంకల్పం

Maro Praja Sankalpam • Main Edition

దాడులు, నిర్బంధాలు, నామినేషన్ల అడ్డగింత

వైయస్ఆర్ జిల్లా:

- పులివెందులలో కాల్పులు.. వైయస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలపై పోలీసుల దాష్టీకం. నామినేషన్ వేసేందుకు వచ్చిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లపై లాఠీచార్జ్. వైయస్ఆర్సీపీ నేతల వాహనాలు ధ్వంసం చేసిన పోలీసులు, టియర్ గ్యాస్ ప్రయోగం, గాల్లోకి పోలీసుల కాల్పులు. నామినేషన్ వేసేందుకు వచ్చిన వైయస్ఆర్సీపీ కౌన్సిలర్లను అడ్డుకున్న పోలీసులు. ఎంపీ అవినాష్‌రెడ్డి సహా నేతలను అడ్డుకున్న పోలీసులు. నామినేషన్ సెంటర్ దగ్గర వేటకొడవళ్లు, రాడ్లతో నామినేషన్ సెంటర్‌కు టీడీపీ గూండాలు. వైయస్ఆర్సీపీ అభ్యర్థులపై దాడి చేసేందుకు టీడీపీ గూండాలయత్నం. చితీకరిస్తున్న మీడియాపై టీడీపీ గూండాల దాడి. టీడీపీ గూండాలను మాత్రం అడ్డుకోని పోలీసులు
- రాజంపేటలో పోలీసుల సాక్షిగా టీడీపీ గుండాల దౌర్జన్యాలు. నామినేషన్లు వేయనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా, వైఎస్సార్ సీపీ నాయకులపై దాడులు. టీడీపీ ఇంచార్జ్ చామర్తి జగన్ మోహన్ రాజుతో పాటు టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో మున్సిపల్ కార్యాలయంలో తిష్ట వేసినా ఏమిచేయలేని నిస్సహాయ స్థితిలో టీఎస్సీ వెంకట రాముడు.
- రాజంపేటలో వైఎస్సార్సీపీ చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నడిగడ్డ రేష్మ పై దాడి. నామినేషన్ వేసి బయటకు రాగానే దాడికి దిగిన టీడీపీ మూకలు. నడిగడ్డ రేష్మ తండ్రి నడిగడ్డ ఇమాంపై మూకుమ్మడిగా విచక్షణా రహితంగా దాడికి పాల్పడ్డ టీడీపీ గుండాలు. టీడీపీ గుండాలు హత్యాయత్నానికి పాల్పడటంతో తీవ్రంగా గాయపడ్డ వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుండు మల్లికార్జున రెడ్డి
- ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి వైఎస్సార్సీపీ అభ్యర్థులతో నామినేషన్లు వేయించేందుకు వచ్చే తరుణంలో మున్సిపల్ కార్యాలయానికి అతి సమీపంలో పోలీసుల సమక్షంలోనే వైఎస్సార్ సీపీ శ్రేణులపై రాళ్లతో దాడి.
- రాజంపేట శాసనసభ్యులు ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి గారి పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేసిన టీడీపీ గూండాలు. ఎమ్మెల్యే ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి ఇంటి పైకి దాడికి వెళుతున్న టీడీపీ గుండాలను అడ్డుకుంటున్న పోలీసులు.

ఆకేపాటి భవన్ వద్ద ఎమ్మెల్యే వాహనాన్ని ధ్వంసం చేసిన టీడీపీ అల్లరి మూకలు

- కడప 17వ వార్డుకు పోటీగా నామినేషన్ వేయటానికి వెళ్ళిన వైయస్ఆర్సీపీ టీసీ మహిళా నాయకురాల నామినేషన్ పత్రాలు చించేసిన టీడీపీ నాయకులు
- కడపలో అరాచకంపై ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ వద్దకు వైఎస్సార్సీపీ మేయర్ అభ్యర్థి బండి దీప్తి రెడ్డి. కార్పొరేటర్ అభ్యర్థులతో కలిసి ఎస్పీని కలిసిన వైఎస్సార్సీపీ అభ్యర్థులు. మేయర్ అభ్యర్థి ఇంటిపై దాడి. కార్పొరేటర్ అభ్యర్థులు, బంధువులపై కత్తిపోట్లు, రాళ్ళ దాడిని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లిన వైఎస్సార్సీపీ అభ్యర్థులు
- కడప గాంధీ నగర నామినేషన్ సెంటర్ వద్ద వైఎస్సార్సీపీ అభ్యర్థి గుంటి నాగేంద్ర పై దాడి. నామినేషన్ పత్రాలు చింపివేత
- కమలాపురం నగర పంచాయతీ కార్యాలయం పద్ద గుంపులు గుంపులు గా మోహరించిన టీడీపీ మూకలు. ఇతర మండలాల టీడీపీ వ్యక్తులు మోహరింపు
- వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అసభ్యపదజాలంతో రెచ్చగొట్టేలా దూషించిన కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి భర్త శ్రీనివాసరెడ్డి. దమ్ముంటే ఏనాకొడుకు అయినా నామినేషన్ వేయమను చూద్దాం అంటూ ప్రగల్భాలు..
- మైదుకూరులో నామినేషన్‌లో పాల్గొనడానికి వెళ్తున్న రఘురామిరెడ్డిని అడ్డుకున్న పోలీసులు అక్కడే రోడుమీద నిరసన తెలిపిన వైయస్ఆర్సీపీ శ్రేణులు.
- *మైదుకూరు మున్సిపల్ కార్యాలయంలోనికి మూకుమ్మడిగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తో సహా వచ్చి వైసీపీ నేతలపై దాడి చేసి, నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కొని చింపేసిన టీడీపీ నాయకులు. ముందుగా నామినేషన్ వేసిన వైసీపీ అభ్యర్థులవి సైతం చింపిన టిడిపి గుండాలు.

తిరుపతి జిల్లా

- నామినేషన్ వేయడానికి వెళ్లిన తిరుపతి వైసీపీ మేయర్ అభ్యర్థి వాసు యాదవ్, తిరుపతి ఎంపీ గురుమూర్తి, MLC సిపాయి సుబ్రమణ్యం పై దాడి. నామినేషన్ వేయడానికి వెళ్లిన తిరుపతి వైసీపీ మేయర్ అభ్యర్థి వాసు యాదవ్ సు ROని కలవినివ్వకుండా ఆఫీస్ బయటే మధ్యానం మూడు గంటలవారు ఆపి బైస్ ఐపోయింది అంటూ పంపించేసిన పోలీసులు తిరుపతి మేయర్ అభ్యర్థి వాసు యాదవ్, తిరుపతి ఎంపీ గురుమూర్తి గారు మాకు ప్రొటెక్షన్ ఇవ్వండి అని తిరుపతి ఎస్పీకి, DSPకి పలు సార్లు ఫోన్ చేసిన పట్టించుకొని పరిస్థితి.
- తిరుపతిలో అయ్యప్పస్వామి మాలలో ఉన్న 1వ వార్డు వైయస్ఆర్సీపీ అభ్యర్థి కుప్పయ్యను దారుణంగా కొట్టి నామినేషన్ పత్రాలు చింపేసిన కూటమి రౌడీలు తిరుపతిలో వైసీపీ 3వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి ఉమా యాదవ్ నామినేషన్ పత్రాలు చింపేసి కొట్టి బయటకు పంపిన కుటమి రౌడీలు. మహిళ అని కూడా చూడకుండా అమానుష దాడి
- **తిరుపతి:** బైరాగిపట్టెడ 10వ డివిజన్ కార్పొరేటర్ సాహితీ చైతన్య పై దాడి చేసిన టీడీపీ గూండాలు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పై దాడి చేసిన టీడీపీ నాయకులు. అతి కష్టం మీద లోపలికి వెళ్ళి నామినేషన్ దాఖలు చేసిన సాహితీ చైతన్య

అన్నమయ్య జిల్లా

పుంగనూరు మున్సిపాలిటీ ఎన్నికల్లో కొనసాగుతున్న టీడీపీ నేతలు దౌర్జన్యాలు. నామినేషన్ వేసేందుకు వెళ్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అడ్డుకుని దాడి. నామినేషన్ పత్రాలు చించివేత

ప్రకాశం జిల్లా

- దర్శిలో ఉద్రిక్తత..వైఎస్ఆర్సిపి నామినేషన్లను అడ్డుకొని అభ్యర్థులపై దాడులు చేసిన టిడిపి నేతలు. భారీ జన సందోహంతో నామినేషన్ కేంద్రాల వైపు బయలుదేరిన ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. దర్శి టవర్ సెంటర్ లో ఎమ్మెల్యే బూచేపల్లి ని అడ్డుకున్న పోలీసులు
- దర్శిలో టీడీపి గుండాల బరితెగింపు. పోలీసుల పలయంలో వెళ్తున్న వైయస్సార్సీపీ చైర్మన్ అభ్యర్థి వెంకటరెడ్డిపై దాడి. పోలీసుల బందోబస్తు మధ్యనే దాడి నామినేషన్ లు వేయనీయకుండా దాడులు
- దర్శి టిడిపి ఇంచార్జీ గొట్టిపాటి లక్ష్మి చిన్న మామ కడియాల రమేష్ తోడ గూడుతూ టిడిపి గుండాలను రెచ్చగొడుతున్నాడు..

పల్నాడు జిల్లా

- గురజాల నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ చైర్మన్ అభ్యర్థి, కౌన్సిలర్స్ అభ్యర్థుల నామినేషన్ వేయనీయకుండా అడ్డుకున్న పోలీసులు, అధికార పార్టీ కూటమి గూండాలు..
- దాచేపల్లిలో నామినేషన్ వేయడానికి మరోసారి ప్రయత్నించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు.నామినేషన్ సెంటర్‌కు 500 మీటర్ల దూరంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై దాడికి ప్రయత్నించిన తెలుగుదేశం నాయకులు.
- మహిళల చేతుల్లో నామినేషన్ పత్రాలు తీసుకుని చించేసిన తెలుగుదేశం నాయకులు.జాతీయ రహదారిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా. లారీ చార్జీ చేసిన దాచేపల్లి సీఐ
- గురజాలలో వైయస్ఆర్సీపీ అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలను లాక్కొని చించివేసిన టిడిపి, జనసేన గూండాలు. వైఎస్సార్సీపీ మహిళ అభ్యర్థులపై దాడి చేసి గాయపరిచి నామినేషన్ల పత్రలు చించివేత.

Main Edition
17 Oct 2026 Page No. 7